విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 4 మార్చి, 2025. 4 పేజీలు

ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: ప్రపంచ వ్యా ప్తంగా వన్యప్రాణుల దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాపూరు రేంజ్ అటవీశాఖ అధికారులు రేంజర్ రవీంద్రబాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అటవీశాఖ అధికారులు, పొరుగు సేవలో పనిచేసే సిబ్బంది మద్దుల మడుగు ఫారెస్ట్ రెంజర్ కార్యాలయం నుండి రాపూరులో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖలఅధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

డప్పు కళాకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

నెల్లూరురూరల్ నియోజకవర్గంలో సుమారు500 డప్పుకళాకారుల కుటుంబాలు నివసిస్తున్నాయని, తమకు కొత్తూరు నుంచి ఆమంచర్లలోపు ఎక్కడైనా డప్పుకళాకారుల కాలనీ ఏర్పాటుచేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డప్పుకళాకారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చాలీచాలనీ సంపాదనతో తామంతా చాలా ఇబ్బందులు పడుచున్నామని, ఉండటానికి ఇళ్లు కూడా లేదని, మానవతాదృక్పథంతో డప్పు కళాకారుల కాలనీని ఏర్పాటు చేసి తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పేదల ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని బీజేపీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పిఎంఎవై ఎన్‌టిఆర్ గృహాలను అసంపూర్తిగా వదిలేయడంతో అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయాయని చెప్పారు. జిల్లాలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని, కోట్లల్లో హౌసింగ్ అక్రమాలు జరిగాయని, వెంటనే జిల్లాలో గృహనిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులపై

దాడికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేయాలి

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులపై దాడికి ప్రయత్నించిన వారిని తక్షణం అరెస్టు చేయాలని ,అగ్రిగోల్డ్ ఆస్తుల్లో ఉన్న సంపదని కొల్లేట్టుస్తున్నటువంటి వారిపై కేసులు పెట్టి ఆస్తుల్ని రక్షించాలిఅని అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యల నాయకత్వంలో సోమవారం నెల్లూరు జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు దామా అంకయ్యలు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో అగ్రిగోల్డ్ ఆస్తుల్లో ఉన్న సంపదని కొల్లేట్టుస్తున్నటువంటి వారిపై కేసులు పెట్టాలని ఆస్తుల్ని రక్షించమని జిల్లా ఎస్పీని కోరడం జరిగిందని ఇటీవల వరికుంటపాడు మండలంలో అగ్రిగోల్డ్ ఆస్తులను పరిశీలించేందుకు వెళ్లినటువంటి నెల్లూరు జిల్లాకు చెందిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులపై నిర్ధాక్షణంగా దాడికి ప్రయత్నించిన వరికుంట పాడుకు సంబంధించిన వారిపై కేసుల నమోదు చేయమని దానిమీద చర్యలు గట్టిగా తీసుకోమని లేనిపక్షంలో హోమ్ మినిస్ట్రర్ని డీజీపీని సీఎంని కూడా కలుస్తామని తెలియజే సినారు. అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షించుకునేందుకు అదేవిధంగా మాపై దాడి చేసినటువంటి వారిపై కేసులు నమోదు చేసేంతవరకు రాజీలేని పోరాటం చేస్తామని అవసరమైతే జిల్లాస్థాయిలో నిర సనదీక్షలు చేస్తామని అప్పటికి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తక్షణం అగ్రిగోల్డ్ బాధితులకు తగు న్యాయం చేసేంతవరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. జిల్లాలో జరిగిన ఘటనపై ఎస్పీకి ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్పీ సానుకూలంగానే స్పందించారని నిందితు లను విచారించి మీకుతగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అసో॰ి యేషన్ అధ్యక్షులు ఎస్ శంకరయ్య ప్రధాన కార్యదర్శి ఉప్పల పాటి రామదాసు కోశాధికారి టిసుబ్రహ్మణ్యం, ప్రచారకార్యదర్శి సురేష్ నాజర్ తదితరులు పాలొన్నారు.

నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

- అదనపు కమిషనర్ నందన్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం

2

అధికారులు రారు- అభ్యర్థనలు తీసుకోరు

అధికారుల తీరుతో మసకబారుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:వలేటివారిపాలెం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. పరిష్కార వేదికలో 12 గంటల సమయానికి తహసీల్దార్ అబ్దుల్ అమీద్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, ఉపాధిహామీ పథకం ఏపీఓ ఉమా మహేష్, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శిరీష, వెలుగు సీ సీ కుమారి మాత్రమే హాజరైనారు. కొంతమంది అధికారులు మాత్రం సంతకం చేసి వెళ్లిపోయారని తహసీల్దార్ తెలిపారు. ప్రభుత్వాలు బాహాటంగా ప్రజా పరిష్కార వేదికను ప్రారంభించిన క్షేత్ర స్థాయిలో మాత్రం అధికారులు దుమ్మా కొడుతూ ఉన్నారు ప్రజలు తమ సమస్యలు విన్నవించుకొనేందుకు వచ్చినా సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతోప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అర్జీలు ఎన్ని సార్లు ఇచ్చినప్పటికి పరిష్కారం కావడం లేదంటూ అసలు అర్జీలు ఇవ్వడమే మానేశామని ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

(మొదటి పేజీ తరువాయి) అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి అసెస్మెంట్ నెంబర్లలో చిన్నపాటి సవరణలు, మార్పు, చేర్పులను గురించి ఎక్కువగా వినతులు అందుకున్నామని వెల్లడించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 9, హౌసింగ్ - 17, టౌన్ ప్లానింగ్ - 9, రెవెన్యూ - 1, పబ్లిక్ హెల్త్ - 4, డిఈఓ - 1, మొత్తం - 41 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని కోటారెడ్డి నగర్ 9వ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మించాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ సిపిఐ నాయకులు అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ కోటారెడ్డి నగర్ లోని అంకమ్మ తల్లి పెట్రోల్ బంకు నుండి గోసుగుంట శివయ్య ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులకు అర్జీలు ఇచ్చిన స్పందన లేదని గతంలో రెండుసార్లు రోడ్ల పనులు ప్రారంభించడానికి కొబ్బరికాయలు కూడా కొట్టారని కానీ ఈ రోడ్డు ఇలానే ఉందని వర్షాకాలంలో మట్టి రోడ్డు నీళ్లు నిలబడి వృద్ధులు పడే పరిస్థితి ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియు నియోజకవర్గ వై ఆనంద్ మోహన్, నాయకులు ద్రోణాదుల ఆదినారాయణ పాల్గొన్నారు.

తెలంగాణలో పనిచేస్తున్న హోంగార్డులను

ఏపీకి బదిలీ చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తెలంగాణలో పనిచేస్తున్నటువంటి హోంగార్డులను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మున్న డిమాండ్ చేశారు. సోమవారం నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి . షేక్ మున్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేలమంది హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హోంగార్డులుగా సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలోనే ఉండి పోవాల్సి వచ్చిందని అక్కడ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలను ఉద్యోగాలను వారి స్థానికతను బట్టి మార్చడం జరిగిందని కానీ హోంగార్డులను మాత్రం మార్చలేదని వారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండగా వారి కుటుంబాలు ఇక్కడే ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొంతమంది హోంగార్డుల పిల్లలు తెలంగాణలోనే చదువుకుంటున్నారని వారు భవిష్యత్తులో స్థానికతను కోల్పోవలసి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు 11 సంవత్సరాలుగా సొంత రాష్ట్రానికి రావాలని వారు తాపత్రయపడిన రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం బదిలీలకు అభ్యంతరం లేదని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. హోంగార్డులకు మద్దతుగా అఖిల భారత యువజన సమాఖ్య ఉంటుందని వారు తెలిపారు

విచక్షణ రహితంగా గిరిజనులను కొట్టిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చేజర్ల మండలం అంకమ్మ గిరిజన కాలనీకి చెందినఆవుల రామకృష్ణ ఆవుల తిరుపతయ్య లు అడవిలో మేకలను మేపుకునేవారు. అక్కడ ఎవరో కోడిపందాలు ఆడారని అందులో మీరు ఉన్నారనివారు తప్పుడుసమాచారం ఇవ్వడంతో పోలీసులు వారిఇంటి వద్దకు వచ్చి ఎస్ఐ రమ్మంటున్నారు. వారిని స్టేషన్కు తీసుకెళ్లారు. అక్కడ ఎస్సై తిరుమలరావు విచక్షణారహితంగా పడేసి కాళ్లతో చేతతో తన్ని రామకృష్ణ తలను మోకాళ్ళ మధ్యలో ఉంచుకొని వీపు మీద మోచేతితో పిడుగులు బలంగా గుద్దడం వలన పడిపోయిన రామకృష్ణను చూసిన తండ్రి తిరుపతయ్య అయ్యా నా బిడ్డ చనిపోతాడు ఇకనైనా వదలండని ఎంత బతిమిలాడినా వదలకుండా తిరుపతయ్యని కూడా అసభ్య పదజాలాలతో తిడుతూ అతనిని కూడా లాటితో తొడల మీద కొట్టడం జరిగింది అనంతరం తెల్ల పేపర్లపై రామకృష్ణ తిరుపతయేల చేత సంతకాలు చేయించుకుని ఎల్లండి రా మీ దిక్కున చోట చెప్పుకోండి అని స్టేషన్ బయట గెంటేశారు దెబ్బలు నొప్పులను ఓర్చుకోలేకవారు స్థానిక ఆత్మకూరు ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలోచేరి వారి గోడును ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సమక్షంలో వెళ్లబుచ్చగా ఈ విషయం తెలుసుకున్న గిరిజన సంఘాల నాయకులు ఆస్పత్రికి వెళ్లి వారికి ధైర్యం చెప్పి మీకు ఎలాంటి సహాయం చేయాలన్నా మిమ్ములను ఆదరించేందుకు గిరిజన సంఘాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయని కనుక ధైర్యంగా నిలబడి మనం మన హక్కులను సాధించుకునేందుకు ముందుకు ప్రయాణం చేయాలని భరోసా ఇచ్చి ఈ దాష్టికానికి పాల్పడిన స్థానిక ఎస్సై తిరుమలేశ్వరరావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అతన్ని యుద్ధ ప్రాతిపదికంగా సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీ డిఎస్పిను కోరారు అలానే పై అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి అక్కడ రికార్డ్ అయిన సిసి ఫోటోలను ఆధారంగా కూడా తీసుకొని ఎస్సై పై చర్యలు తీసుకోవాలని సంఘ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పొట్లూరు లక్ష్మయ్య గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బిఎల్ శేఖర్ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు చలంచర్ల శీను కత్తి శ్రీహరి మరి కొంతమంది స్థానిక నాయకులు బాధితులు పాల్గొన్నారు

కల్లబొల్లి మాటలతో రైతులను రెచ్చగొట్టే కాకాణి: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:వెంకటాచలం మండలం కసుమూరులో రైతులతో మాట్లాడి తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడుఅధికారం కోల్పోయినా కాకాణి గోవర్ధన్ రెడ్డి నోట నిజాలు రావడం లేదు నిన్న కసుమూరుకు వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయక రైతుల కష్టాలు పడుతున్నారని కథలు చెప్పాడు మేము ఈ రోజు వచ్చి ఆరా తీస్తే బీపీటీ ధాన్యానికి మంచి ధర వస్తుందని తామే బాగా ఆరబెట్టుకుంటున్నామని రైతులు చెప్పారు ప్రతిపక్ష పాత్ర పోషించి రైతులకు మంచి చేస్తే సంతోషిస్తాంకానీ గోవర్ధన్ రెడ్డి లేనిపోని మాటలు చెప్పి గందరగోళం సృష్టించడం దురదృష్టకరం వెంకటాచలం మండలంలో ఇప్పటికీ పూర్తి స్థాయిలో వరికోతలు మొదలు కాలేదు.అక్కడక్కడా కోతలు జరుగుతున్నాయిఇప్పటికే చవటపాళెం సొసైటీ పరిధిలో 19 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు వైసీపీ హయాంలో పుట్టికి 28 వేలు వచ్చిందని కాకాణి గొప్పలు చెబుతున్నాడు. అది జగన్మోహన్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యేగా కాకాణి గొప్పతనం కాదని వారు గుర్తుంచుకోవాలిడిమాండ్ ఉత్పత్తిని బట్టి, పొరుగు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గడం,విదేశాలకు ఎగుమతులు జరగడం తదితర పరిస్థితుల కారణంగా అప్పట్లో మంచి ధర పలికిందిమార్కెట్ లో ధరలు పెరగడం, తగ్గడం మీ ఘనత, మా ఘనత కాదని కాకాని గోవర్ధన్రెడ్డిగుర్తుంచుకోవాలి కాకాణి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 2021లో పుట్టి 6 వేలు,7 వేలకు ధర పడిపోయింది.ఆ సమయంలో కనీస మద్దతు ధర రూ.18 వేలు ఉండగా, ఆరేడువేలకు కొని రైతులను దోచుకున్నారు పుట్టికి 850 కిలోలు కొలవాల్సివుంటే 1100 కిలోలు కొలిచించి ఎవరిహయాంలోజిల్లా చరిత్రలో తొలిసారిగా పుట్టికి అర్థం మార్చింది ఎవరు మొన్నటి దాకా జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే వానలు కురుస్తాయి..పంటలు పండుతాయని ప్రగల్భాలు పలికారు ఈ రోజు నీళ్లు లేవా.రెండో పంటకు కూడా నీళ్లు అందుబాటులో ఉన్నాయివర్షాలు కురవడం, ప్రాజెక్టులు నిండటం ఎవరోఒకరిపై ఆధారపడివుండదు.ప్రకృతి అది ప్రకృతిని కూడా ఓన్ చేసుకోవాలనుకోవడం వైసీపీ నేతల అవివేకం 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం అనేక పథకాలు అమలు చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను ఆపేసి వ్యవసాయ శాఖను మూసేశారు వైసీపీ హయాంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ఆర్నెల్లకు కూడా నగదు చెల్లించలేదు ధరల స్థిరీకరణ నిధి పేరుతో హడావుడి చేసినా రైతులకు ఒరిగింది శూన్యం.టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ధాన్యం కొలిచిన 48 గంటల్లోనే నగదు చెల్లింపులు జరిగిపోతున్నాయి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ను తాకట్టు పెట్టి రూ.38 వేల కోట్లు రుణం తీసుకున్న ఘనత వైసీపీ సర్కారుది.అధికారం ఉన్నా, లేకున్నా రైతులకు అండగా నిలవడంలో సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డిఎప్పుడూముందుంటారు రైతులు కొంచెం ఓపికగా వ్యవహరించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని కోరుతున్నాంహడావుడిగా కోతలు కోసి నెమ్ము పేరుతో ధరను కోల్పోవద్దని సూచిస్తున్నాం దళారులు, మిల్లర్ల మాట నమ్మి మోసపోవద్దు అని రైతులను కోరారు.

మార్చి14న జనసైనికులు పిఠాపురం రండి

కిషోర్ గునుకుల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మార్చి 14న చిత్రాడ, పిఠాపురం లో జరగనున్న జనసేన ఆవిర్భావ సభకి జనసేన మద్దతు దారులు, నాయకులు వీర మహిళలు హాజరు కావాల్సిందిగా కోరుతూ జనసేన నాయకులు పార్టీ జిల్లాకార్యాలయం గోమతి నగర్ నందు పోస్టర్ లాంచ్ చేశారు.ఈ సందర్భంగా కిషోర్ గుసు కుల మాట్లాడుతూ పది సంవత్సరాలపాటు సామాన్య ప్రజలకు సమస్యల గొంతుకు తానై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ గత సంవ త్సరం ఆవిర్భావ సభ లోఈ సారి గెలిచి ఆవిర్భావ వేడుక చేసు కుందాం అని తెలిపినట్లుగా యావత్ భారతదేశం గర్వించదగ్గ స్థాయిలో సాధించిన విజయ వేడుకలలో జనసేన శ్రేణులన్నీ భాగ స్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. దేశం గర్వించదగ్గ డిప్యూటీ సీఎంని ఇచ్చి పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యేగా గెలిచిన పిఠాపురంలో అభివృద్ధి చూసిన ప్రతి గడప సాదరంగా ఆహ్వానం పలుకుతుంది. జన సైనికులు సగర్వంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.నెల్లూరు పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లో ఎవరు ఆవిర్భావ సభకు రావాలనుకున్నా ముందుగా వారి పేరు వివరాలు తెలియజేసికలిసి పోరాటం చేసాం. సగర్వంగా వేడుకలు చేసుకుంటాం రండి అని పిలుపునిచ్చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కావలి: కోటి మందిలో ఒకరికి వచ్చే అరుదైన ప్రాణాంతక వ్యాధి "సిస్టమిక్ లూపస్ ఎరిథమేటిస్ " గురించి , టిఫిన్ అంగడి నడుపుకుంటూ జీవించే ఆమె తల్లిదండ్రులు ఆర్థిక దుస్థితి గురించి తెల్సిన తాము , తిరుపతమ్మ ఇంటికి వెళ్లి , పరామర్శించి , వివరాలు సేకరించి , పత్రికా ముఖంగా , సోషల్ మీడియా ముఖంగా ఆర్థిక సహాయం చేసి తిరుపతమ్మను బతికించమని చేసిన విజ్ఞప్తికి ప్రతిస్పందించిన సహృదయులు తమకు పంపిన రు .40,500/ లకు తోబాటు తిరుపతమ్మకు ఫోన్ పే , ద్వారా పంపిన 17.500 ౦ జమయాతే ఇస్లామి ఇ హింద్ సంస్థ ఇచ్చిన రు.8,000 / కలిపి ,రు.66,000/ లను ఆర్డీఓచేత తిరుపతమ్మకు ఈరోజు ఇచ్చామని , ఇది కేవలం ఐదు నెలల చికిత్స - మందుల కోసమే సరిపోతుందని .,దీర్ఘకాలకమైన ఈ వ్యాధి చికిత్సను ప్రభుత్వం ఉచితంగా ఏదైనా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యం చేసేలా సిఫార్సు చేసి , నెల నెలా తిరుపతమ్మ బలవర్ధక ఆహారం కోసం పెన్షన్ మంజూరు చేయించమని ఆర్డీఓకి విజ్ఞప్తి చేశామని, తిరుపతమ్మ చేత ఆర్డీఓ కి అర్జీ కూడా ఇప్పించామని తప్పకుండా సహాయం అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఆర్డీఓ హామీ ఇచ్చారని తెలియజేశారు.ఈ సందర్భంగా తమకు సాయంచేసిన సహృదయులందరకు లక్ష్మీతిరుపతమ్మ, తల్లిధనమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు

10 వతరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని జెమ్స్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలువ్రాసే విద్యార్థులకు రాపూరు మండల ప్రముఖులు పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి సోమవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసి పదో తరగతి పరీక్షలు వాసే విద్యార్థులందరికీ శ్రీలక్ష్మీ నరసింహస్వామి కృపాకటాక్షాలతో మంచి మార్కులతో ఉత్తీర్ణుల అవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెమ్స్ స్కూల్ కరస్పాండెంట్ మునీంద్ర రెడ్డి మాట్లాడుతూ జెమ్స్ పాఠశాలపై చెన్ను తిరుపాల్ రెడ్డి చూపిస్తున్నటు వంటి ప్రేమవాత్సల్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ
7 నెలల పాప కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:: నెల్లూరు రూరల్ పరిధికి చెందిన 24 సంవత్సరాల మహిళ శనివారం రాత్రి 8 గంటల సమయంలో సౌత్ రైల్వే స్టేసన్ సమీపంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకోవడానికి వెళు తున్నట్లు గుర్తించి 112 ద్వారా స్థానికులు పోలీసులకు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సౌత్ రైల్వే స్టేషన్ నుండి ట్రాక్ మీద వెళ్తున్న మహిళను గుర్తించిన చిన్న బజార్ పోలీసులు ప్రభు కిరణ్, పుల్లయ్యలు మహిళను 7 నెలల పాపను గుర్తించి, ఒప్పించి, ఆమెను కాపాడి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తదుపరి ఆమెను చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సీఐ కోటేశ్వరరావు విచారించగా కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో చెప్పకుండా వచ్చి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సె లింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు రూరల్ పోలీసులు అప్పగించారు.

విఆర్ఓ,సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలి
: ఆనం విజయకుమార్ రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: అప్పయ్య కండ్రిగ గ్రామస్తులు చింత సురేంద్ర రెడ్డి గ్రామస్తులతో కలిసి విఆర్ఓ సర్వేయర్ల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎంఆర్ఓకు వినతి పత్రం అందజేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ వై సీపీ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి. నెల్లూరు రూరల్మండలం అప్పయ్య కండ్రిగ గ్రామంలోని చింతా సురెంద్ర రెడ్డి పడమర వీధిలోని పిత్రాజితపు స్థలములో ఏలాంటి సమాచారము ఇవ్వకనే ఆమంచర్ల గ్రామమునకు చెందిన మల్లినేని వేణుకు సంబంధించిన జెసిబితో విఆర్ఓ సర్వేయర్, ఇరువురు కలసి వచ్చి హద్దు రూపములో వున్న కంచెను పూర్తిగా తొలగించారు. ఎంఆర్ఓని దీనిపై విచారణ జరపాలని కోరడం జరిగింది. దీనిపై నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. దీన్ని నకలు కూడా రెవిన్యూ డివిజనల్ అధికారికి ఇవ్వటం జరుగుతుంది.వెంటనే అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఎం.ఆర్.ఓని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షుడు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆమంచర్ల బిట్-2 ఎంపీటీసీ సభ్యులు సురేందర్ రెడ్డి , శివాజీ, వెంకటసుబ్బారెడ్డి, రఘురాంరెడ్డి, సుమన్ రెడ్డి, సింహాద్రి, మస్తానయ్యలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: వలేటివారి పాలెం మండలంలోని నలదలపూరు గ్రామంలో సోమవారం గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మన్నం కృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.నలదలపూరు గ్రామంలో పెన్షన్ పొందుతున్న జడ రోశయ్య మరణించడంతో వారి భార్య జడ ఇందిరమ్మ కు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఇచ్చారు.భర్త మరణించిన నెలకే పెన్షన్ మంజూరు చేసి ఇప్పించడంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి గ్రామ తెలుగుదేశం నాయకులకు ఆమె ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ్ తేజ్, బత్తిన నరేష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరిం చాలని సోమవారం హాస్పటల్ ఎదురు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల ఆరు నెలలుగా కాంట్రాక్టర్ కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్) చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా గత నాలుగు నెలల నుండి జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎప్పుడు శుభ్రపరుస్తూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై అధికారులు, కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకుండా వారి కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని ఇటీవల హాస్పిటల్ భవనం విస్తీర్ణం పెరిగిందని అయినా పారిశుద్ధ కార్మికులు సంఖ్య పెంచకుండా ఉన్న కార్మికులపై పని భారం మోపుతున్నారని ఆయన అన్నారు. వారి సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే భవిష్యత్తులో దశల వారి ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రత్నం, ఖాజాబీ, చిన్నమ్మాయి, రాజు తదితర కార్మికుల పాల్గొన్నారు.

బ్రెస్ట్ క్యాన్సర్ బాధిత కుటుంబానికి
హ్యాపీ సేవా సంస్థ ఆర్థిక సాయం

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణ పాతవూరు విష్ణాలయం సెంటర్ నందు నివాసం ఉంటున్న కాగొల్లు. ప్రసన్న,వారి తల్లి సుశీల కు కానిస్టేబుల్ కోవూరు.మురళి దాత్రుత్వంతో హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో సహాయాన్ని అందించారు.ఈ సందర్భముగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా సాయమందించి మాట్లాడుతూ ఈ రోజు కావలి పట్టణ డిఎస్పీ కార్యాలయంలో రైటర్గా విధులు నిర్వహిస్తున్న కోవూరు మురళి, అనిలా దంపతుల వన్షిక పుట్టిన రోజు సందర్భముగా వారి దాత్రుత్వంతో ఒక నిరుపేదకుటుంబానికి చేయూత నందించడం ఎంతో అభినందనీయమన్నారు. వారి కుటుంబ సభ్యులందరికి హ్యాపీ సేవా సంస్థ ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు దేవరకొండ. విజయ్, సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య, సయ్యద్. హాఫీజ్ అలీ తదితరులు వున్నారు.

గ్రీవెన్స్డేలో సబ్ కలెక్టర్కు
వినతి పత్రం అందించిన అంగన్వాడి హెల్పర్స్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: సాధికార సర్వేలో అంగన్వాడి ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు 12వేలు జీతం ఇస్తున్నట్లుగా నమోదు చేసిన దానిని, తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సోమవారం నాడు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజకు సిఐటియు,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెల్పర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు బి.వరలక్ష్మి, కే. శైలజ, కమతం అనురాధ, సుమ,ఎస్.కే షాహినా మాట్లాడుతూ సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా మమ్మల్ని గుర్తించి, నెలకు 12వేలు జీతం అని నమోదు చేయడం వల్ల, హెల్పర్లుగా మేము తీవ్రంగా నష్టపోయామని సబ్ కలెక్టర్ దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాధికార సర్వేలో నమోదు చేసిన దాన్ని రద్దు చేయాలని, లేకుంటే అంగన్వాడి హెల్పర్లు అందరినీ మార్చి 10వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని సిఐటియు జిల్లా నాయకులు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్ట్ బి వరలక్ష్మి, కాకర్ల శైలజ, ఎస్కే షాహినా, లోకేశ్వరి, కోటేశ్వరి, బి తెరిసా, గుడ్లూరు నుండి సుమ, ప్రభావతి, ఎస్. కే ఖజాబి, దయమ్మ, కందుకూరు ప్రాజెక్టు నుండి కమతం అనురాధ, నాదెండ్ల అనిత, ఎస్.కె కరీమా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను సంపదగా మార్చుకొని
పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చు
- కావలి ఎంపీడివో శ్రీదేవి

విశాలాంధ్ర - కావలి : చెత్తను సంపదగా మార్చు కొని పంచాయతీ లను అభివృద్ధి చేసుకోవచ్చని కావలి ఎంపీడివో శ్రీదేవి తెలిపారు. సోమవారం కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామపంచాయతీ నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు వలేటివారిపాలెం మండల పంచాయతీ కార్యదర్శులకు హరిత రాయబారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను ఏ విధంగా సేకరించాలి, సేకరించిన చెత్తను, సంపద తయారీ కేంద్రంలో ఏ విధంగా వేరు చేసి దానిని కంపోస్ట్ ఎరువుగా మార్చాలి, దాని అమ్మకం ద్వారా గ్రామపం చాయతీకి అదనపు వనరులను ఏ విధంగా సమకూర్చుకోవచ్చు తదితర వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి విస్తరణాధికారి సమధ్, మన్నంగిదిన్నె పంచాయతీ కార్యదర్శి గీత, వలేటివారిపాలెం ఎంపీడీవో నరేంద్ర దేవ్, విస్తరణా ధికారి, పంచాయితీ కార్యదర్శులు, హరితరాయబారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని వినతి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. వరి కోతలు ప్రారంభమ య్యాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరారు. కేరళ ప్రభుత్వం లాగా క్వింటాల్కు 500 రూపాయలు అదనంగా ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మిల్లర్లు తక్కువ ధరకు కోనుగోలు చేస్తున్నారని దీంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. కనుక ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయాలని సూచించారు. ఆర్ డి ఓ కు తమ రైతు సమస్యపై లిఖితపూర్వమైన అర్జీని రిజిస్టర్ పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దేవదానం, బీసీ భాస్కర్, రామచంద్రారెడ్డి, అది శేషయ్య తదితరులు ఉన్నారు.

శ్రీహరి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- రాపూరు: మండలం లోని పంగిలి గ్రామానికి చెందిన శ్రీహరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శ్రీహరి భార్య ధనమ్మకు 2 లక్షల చెక్కును ఎస్ఎస్టి ఆర్గనైజేషన్ ఆనంత సాగరం అక్షరాస్య కేంద్రం వారి ద్వారా పిఎం జెజెబివై భీమా పథకం ద్వారా రాపూరు కెనరా బ్యాంకు మేనేజర్ షరీఫ్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులు భార్య ధనమ్మకు చెక్కును అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతసాగరం సిఎఫ్ఐ కౌన్సెలర్లు ఎస్కె. హబీబున్నీసా మాట్లాడుతూ ప్రధాన మంత్రిసురక్ష యోజన పథకం ద్వారా 18 సం రాలు నుండి 70 సం రాల వయస్సు వరకు ఈ పథకానికి అర్హులని, ప్రజలందరు వీటి గురించి తెలుసుకుని సద్వినియోగంచేసుకో వాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనెజర్ పెంచలయ్య,ఫీల్డ్ ఆఫీసర్ మస్తాన్,ఏ గిరిబాబు,షారుక్ పాల్గొన్నారు.

స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆద్వర్యంలో జాబ్ మేళా

విశాలాంధ్ర -కావలి: కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్, కావాలి నందు మంగళవారం జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ జాబ్ మేళ నందు మెడ్ ప్లస్, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, మరియు కాల్మన్ సర్వీసెస్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరు. కావున నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యుం మరియు జిల్లా ఏంప్లాయమెంట్ ఆఫీసర్ వినయ్ కుమార్ మరియు విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ తెలియజేసారు జిల్లాలోఉన్న SSC, Intermediate, Degree (Any), ITI, Diploma B.Tech చదివిన నిరుద్యోగ యువత అందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ జాబ్ మేళాలో పాల్గొను యువతీ యువకులు ఆధార్ కార్డ్ జెరాక్స్, బయో డేటా/ రేసుమ్ తీసుకురావలెను. మరిన్ని వివరములుకు ఫోన్ నెం 6301543185,7286822789 ను సంప్రదించాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి : రెండు రోజులు వ్యవధిలోనే మరో పది లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ చేయించునున్న ఎమ్మెల్యే కావ్యఈరోజు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయం నందు పది లక్షల రూపాయల ని లబ్ధిదారునికి అందించడం జరిగింది. ఇటీవలే అనారోగ్యపాలైన కావలి పట్టణం, వైకుంఠపురానికి చెందిన షణ్ముఖ ప్రియా(11.సం.లు) అతి చిన్న వయస్సులో క్యాన్సర్ సంబంధిత వ్యాధితో గత కొన్ని రోజులుగా బాధపడుతూ చెన్నైలోని క్యాన్సర్ హాస్పిటల్ నందు అడ్మిట్ అవడం జరిగింది. శస్త్రచికిత్స అవసరమని అక్కడి వైద్యులు సూచించడం జరిగింది. ఇందుకు 22 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు. వీరు పేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి అంత మొత్తం చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత వీరికి లేక స్థానిక ఎమ్మెల్యే అయినటు వంటి దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ని ఆశ్రయించడంతో ఎమ్మెల్యే త్వరితగతిన స్పందించి సీఎం సహాయ నిధికి అప్లై చేయించి ఎమ్మెల్యే చొరవతో వెను వెంటనే ద్వారా 10 లక్షల రూపాయలను ఈరోజు మంజూరుచేయించడం జరిగింది.అంతేకాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి పాప యొక్క యోగక్షేమాలను తెలుసుకొని, వైద్యులతో ఆపరేషన్ విజయవంతం చేయాలని వైద్యులను కోరడం జరిగింది.

ప్రత్యేక గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి గ్రామానికి రైతులకు సంబంధించి గత ప్రభుత్వంలో భూ రి సర్వేలో 200 ఎకరాలు పట్టా భూములను ప్రభుత్వ భూములుగా మారిన కారణంగా సోమవారం రోజు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరై ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించారు , ఈ గ్రీవెన్స్ డేకు వందలాది అర్జీలు వచ్చాయి, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ త్వార్తిగతిన రైతులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

అభాగ్యుల పాలిట సంజీవిని ఎమ్మెల్యే డివి కృష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : ఆపన్నులకు అండగా అభాగ్యులకు ఆసరాగా సి ఎం సహాయ నిధి నుంచి ఉదారంగా సాయమందిస్తూ మానవ సేవే మాధవ సేవ అన్న నానుడిని నిజం చేస్తూ సామాన్యుల నమ్మకానికి ప్రతీకగా నిలుస్తున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డిలికేవలం రోజుల వ్యవధిలో మోక్షత, షణ్ముఖ ప్రియ అనే ఇద్దరు బాధితుల ఆరోగ్య ఇబ్బందులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి రూ.10 లక్షల వంతున సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కేవలం ఎనిమిదిన్నర నెలల్లో పలువురు బాధితులకు కోటిన్నర రూపాయల వరకు సాయమందించిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మా దేవుడంటూ కీర్తిస్తున్న బాధిత ప్రజానీకం

ప్లాస్టిక్ కవర్లపై సమర భేరి: కమిషనర్

విశాలాంధ్ర -కావలి: కావలి పురపాలక సంఘం పరిధిలోని అన్ని రకాల వ్యాపార నిర్వహలుకు సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లువాడరాదని వ్యాపారస్తులకు నోటిస్‌లు ఇవ్వడం జరిగినది. కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆదేశాలు ప్రకారం నోటీసులు ఇవ్వడం జరిగిందని శానిటరీ ఇన్స్పెక్టర్ బషీర్ తెలియజేశారు.

సర్వేపల్లిని టిడిపి అడ్డాగా మార్చేందుకు సోమిరెడ్డి వ్యూహం

క్యాడర్ కు దిశా నిర్దేశం -రికార్డ్ స్థాయిలో సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర -మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం ను టిడిపి అడ్డగా మార్చేందుకు సోమిరెడ్డి వివాహ్యం రచిస్తున్నారు. ఇందులో భాగంగా టిడిపి లోకి ప్రజా ప్రతినిధులను నాయ కులను కార్యకర్తలను చేరికలతో ముంచెత్తుతు న్నారు. వరుసగా 2014, 2019లో కాకాని చేతిలో ఓటమివాలైన సోమిరెడ్డి 2024లో పక్కా వ్యూహంతో కాకాని పై 16 వేల మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో కాకాని క్యాడర్ బలంగా ఉన్న ప్రజల్లో ఉండే వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడంలో సోమిరెడ్డి సఫలమయ్యారు. అదేవిధంగా గ్రామీణ టిడిపి శ్రేణులు సైతం సొమ్ము చేసుకున్నారు. జిల్లాలో ఏ సీటు గెలవకపైన సర్వేపల్లి లో వైకాపా గెలుస్తుందని ధీమా నిర్లక్ష్యంలో వైకాపా శ్రేణులు ఉండగా, టిడిపి జనసేన బిజెపి నాయకులు ప్రతి ఇంటికి ఆరుసార్లు తిరిగి సోమిరెడ్డి కు విజయాన్ని అందించారు. అంతేకాకుండా సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి ఈ ఎన్నికల్లో ప్రత్యేక శ్రద్ధతో మావయ్యను గెలుపు బాటలో నిలిపారు.మరోవైపు సోమిరెడ్డి తన జీవితం సర్వేపల్లి కే అంకితం అంటూ, గొంతులో ప్రాణం తప్ప ఏమి లేదని ప్రజలకు వివరిస్తూ కాకానిని ఓటమిబాట పట్టించారు. ఇక రాబోయే రోజుల్లో సైతం ఎట్టి పరిస్థితుల్లో టిడిపి పట్టు జారకుండా సర్వేపల్లి లో పచ్చ జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా సోమిరెడ్డి అడుగులు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు నాయకులతో చర్చలు సాగిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని యోచిస్తున్నారు. ఇందులో భాగంగా రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా సర్వేపల్లి అభివృద్ధి ప్రజల సంక్షేమమే తన లక్ష్యంగా అడుగులు వేస్తున్న సోమిరెడ్డి కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో పాటు త్వరలో సంక్షేమ పథకాలు అమలు చేసే యోచన లో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏది ఏమైనా సర్వేపల్లి లో ఓటమిలు చవి చూసిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాకానిపై గెలిచి చరిత్రలో నిలిచారు.

ప్రతి అర్జీకి పరిష్కారం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రతి సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ సెల్‌లో ప్రతి సమస్యపై వచ్చిన అర్జీలపై సమస్య పరిష్కారం చేయడం జరుగుతుం దని ఎంపీడీవో నాగమణి, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్‌లు తెలిపారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో పింఛన్ కావాలని ఒక అర్జీ, ఆటో కార్మికులకు ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని, భూమిని రీ సర్వే చేయాలని ఒక అర్జీ మాత్రం వచ్చాయని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సార్ ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమం కింద వచ్చే ప్రతి అర్జీని సమస్య పరిష్కరిం చడమే కాకుండా సమస్య జటిలమైతే వారికి ఏ విధంగా సమస్యను పరిష్కరించుకోవాలో కూడా తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జ్ ఏఇ మృత్యుంజయ, ఇరిగేషన్ ఏడి వేమా ండ్డి, వెలుగు కార్యాలయం నిర్మల, ఐసిడిఎస్ ముత్తుకూరు, పంటపాలెం, పిడత పోలూరు సూపర్వైజర్లు అమ్మనమ్మ, సుబ్బమ్మ, మంజుల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆఫీస్ వద్ద మున్సిపల్ వర్కర్స్ ధర్నా

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీ యూసి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనం తరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు.ఆప్కాస్ విధానం రద్దుచేసి మున్సిపల్ కార్మికులు చేస్తున్న పనిని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని మంత్రివర్గం చేసిన నిర్ణయం తక్షణమే ఉపసంహరించుకోవాలి.సీనియారిటీ ప్రకారం కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో పాటు వివిద సంమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లి అంకయ్య, నాగరాజు ఏఐటీయూసీ నాయకులు శంకర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సప్ ద్వారా అందుబాటులోకి

32 రకాల ప్రభుత్వ సేవలు

- అదనపు కమిషనర్ వై.ఓ. నందన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నూతనంగా 32 రకాల ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఉత్తర్వులను జారీ చేశారని నెల్లూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు. వాట్సాప్ సేవలను ఈ ఏడాది జనవరి 30వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకుని వచ్చి 95523 00009 నెంబర్ ద్వారా ఆస్తి పన్ను, నీటి చార్జీలు, మురుగు నీటి కనెక్షన్, ట్రేడ్ లైసెన్సులు, వివాహ నమోదు,మొదలగు సేవలతో కలిపి మొత్తం 32 రకాల పౌర సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకంగా సరళవంతమైన, సులభతరమైన పౌర సేవలను అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కమిషనర్ ఆకాంక్షించారు.

నుడా సమగ్ర అభివృద్ధి కోసం మెరుగైన మాస్టర్ ప్లాన్

నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:వేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు జిల్లాలో కీలక పాత్ర పోషించబోతుందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నుడా పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయని వెల్లడించారు. నుడా మాస్టర్ ప్లాన్ పై అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.. గత వైసిపి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నుడా పరిధిలో ఏ ఏ ప్రాంతాలలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. 2211 చదరపు కిలోమీటర్లు పరిధిలో నుడా అభివృ ద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చైర్మన్ కోటంరెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.మాస్టర్ ప్లాన్ తయారీకి అవసరమగు గ్రామ పటములు, ప్రభుత్వ భూముల వివరాలను సంయుక్త కలెక్టర్ వారి సహ కారం తీసుకుంటా మని, జిల్లా అధికారుల అధికారులు సహకారంతో నూడా ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకు రావడం భవిష్యత్తు తరాలు చెప్పుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నదే తన లక్ష్యమన్న కోటంరెడ్డి.. అందుకోసం తాను కూడా కష్టపడి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.